





# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 26 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 5


# సెల్ టవర్‌లలో కేబుల్‌లను దొంగిలించే ఘరానా ముఠా అరెస్టు

**– అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**– జిల్లా యస్.పి అపూర్వరావు**

**నల్లగొండ, ఫిబ్రవరి 25 (మనం ప్రతినిధి)** : దొంగతనాలకు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కే అపూర్వరావు అన్నారు.మిర్యాలగూడ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈనెల 20 న కృష్ణ మానస కాలనీ ఐలాపురం, శ్రీనివాస్ నగర్ లలో వున్న ఎయిర్టెల్ సెల్ టవర్ లలో బేస్ బాండ్,ఆర్ ఆర్ యు లను దొంగిలించిన ముఠా ను అరెస్టు చేసి శనివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.అనంతరం వెల్లడించిన వివరాల ప్రకారం సెల్ టవర్ ఇంచార్జ్ ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ రూరల్ యస్ ఐ రెండు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు లో బాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ధీరావత్ నవీన్, ధనావత్ కృష్ణ, ధీరావత్ మోహన్ లను పట్టుకొని విచారించగా మిర్యాలగూడ మండలం దిరావత్ తండ కు చెందినట్లుగా గుర్తించడం జరిగింది అన్నారు. గత 4, 5 సం,రాలుగా సెల్ టవర్లలో పని చేస్తు, సెల్ టవర్ ల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండి వాటిని గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వెళల్లో సెల్ టవర్ లలోకి ప్రవేశించి బిబియు,ఆర్ ఆర్ యు, కేబల్ లను సులువుగా దొంగలించి డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో దొంగతనము చేసి హైదరాబాద్ లో వ్యాపారం చేసే మహమ్మద్ జహంగీర్, రజినీకాంత్ వ్యాపారులకు అమ్మి డబ్బు సంపాదిస్తున్నారు. సెల్ టవర్ దొంగతనాలపై జిల్లా లో వివిధ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో 11 కేసులు నమోదు అయినాయి. దర్యాప్తు లో ఇట్టి ముగ్గురు నిందింతులు నల్గొండ జిల్లా లో సుమారు 10 మండలాలో గల ఎయిర్టెల్, జీఓ, బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ లలో సుమారు 11 పైగా బేస్ బాండ్ లను,ఆర్ ఆర్ యు లను, కేబల్ వైర్లను, బ్యాటరి లను దొంగిలించినట్లు గా ఒప్పుకున్నారని ఆమె తెలిపారు.

పరారీ లో మహమ్మద్ జహంగీర్, రజినీకాంత్ నిందితులు ఉన్నట్టు తెలిపారు.నిందితులు నేరం చేయుటకు ఉపయోగించిన కట్టింగ్ బ్లేడ్, స్క్రూ డ్రైవరు, 12-13 ఇంచెస్ పానాలు, మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకుందామన్నారు. నిందితులు దొంగలించిన విలువ 40 లక్షలు ఉంటుందన్నారు. మిర్యాలగూడ డి.ఎస్.పి పి. వెంకటగిరి ఆద్వర్యంలో మిర్యాలగూడ రూరల్ సిఐ యం. సత్యనారాయణ, రూరల్,ఎస్ఐ డి. నరసింహులు, యస్.ఐ సుదీర్ కుమార్ సిబ్బంది నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాస్, జి. రాజారం, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు దస్రు, అక్బర్, గోపి లను అభినందించారు.

# కాలుష్య విషపూరిత కంపెనీలతో ప్రజల ప్రాణాలకు ముప్పు

- ఫార్మా కంపెనని వెంటనే రద్దు చేయాలి
- జిల్లా కలెక్టర్ కలిసిన జాజుల,నెల్లికంటి, కర్నాటి, అఖిలపక్ష నేతలు

2 లో

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభం

3 లో

# నిత్యం పర్యవేక్షణ చేస్తే మంచి ఫలితాలు వస్తాయి

రెండవ మల్టీజోన్ ఐజీ షహానవాజ్ ఖాసీం

4 లో

# నిందితులను ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలి

**– వి.సి,రిజిస్ట్రార్ లను సస్పెండ్ చేయాలని డిమాండ్**

**– జిల్లా ఎస్పీ కి వినతిపత్రం ఇవ్వడానికి వెలుతున్న క్రమంలో నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు..**

**నల్లగొండ, ఫిబ్రవరి 25 (మనం ప్రతినిధి)** : హైదరాబాద్ నగర శివారు అబ్దుల్లా పూర్ మెట్టు సమీపంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ బిటెక్ విద్యార్థి నవీన్ ను దారుణంగా హత్య చేసి శరీర భాగాలను వేరు చేసిన హరిహరను, కాకతీయ మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారణమైన సైఫ్ ను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నేతలు పాలడుగు నాగార్జున(కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి) పందుల సైదులు(విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు) బకరం శ్రీనివాస్(ఎం.ఎస్పి) డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం చౌరస్తాలో కాకతీయ మెడికల్ విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన సైఫ్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ బిటెక్ విద్యార్థి నవీన్ ను ప్రేమ వ్యవహారంలో హత్య చేసిన హరిహర ల కిరాతకాలను నిరసిస్తూ ఐక్య విద్యార్థి యువజన సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది.అనంతరం జిల్లా ఎస్పీ ని కలిసి వినతిపత్రం ఇవ్వడానికి నేతలు వెలుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.ఈ క్రమంలో నాయకుల ను అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ విద్యార్థిని సైఫ్ వెంటాడిన విధానం,వేధించిన వేధింపులు, బిటెక్ విద్యార్థి నవీన్ ను హత్య చేసిన విధానం అమానవీయంగా ఉన్నాయని ఇలాంటి దుర్మార్గాలకు ఒడిగట్టిన నిందితులను ఫాస్ట్రాక్ ఏర్పాటు చేసి 45 రోజుల లోపు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులను సరిగ్గా శిక్షించకపోవడం వల్లనే ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నారని వారన్నారు.మహాత్మా గాంధీ యూనివర్సిటీలో కి కొంతమంది విద్యార్థులు మత్తు పానీయాలను గంజాయి గుట్కాల ను సేవిస్తున్నా యూనివర్సిటీ వీసీ కి గాని,రిజిస్ట్రార్ కు గాని పట్టింపు ఉండదన్నారు. మహాత్మగాంధీ యూనివర్సిటీలో హాస్టళ్లకు బాధ్యత



వహిస్తున్న వార్డెన్స్ ఏనాడు కూడా ఇలాంటి విద్యార్థులను నియంత్రించిన దాఖలాలు లేవన్నారు. యూనివర్సిటీలో మహిళా ఉద్యోగులపై యూనివర్సిటీలో మహిళా ఉద్యోగులపై అధ్యాపకులు వేధింపులకు పాల్పడినా విద్యార్థినిలపై విద్యార్థులు ఆకృత్యాలకు పాల్పడినా వీసీకి రిజిస్ట్రార్లకు ఫిర్యాదులు చేసినా ఏనాడూ చర్యలు తీసుకోలేదు అన్నారు. యూనివర్సిటీ విసీ రిజిస్ట్రార్ల నిర్లక్ష్యమే నేడు నవీన్ బలయ్యాడని వారన్నారు. కాకతీయ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం ప్రీతి ఆత్మహత్యకు కారణం అయిందన్నారు.దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు ప్రేమోన్మాదుల అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని ప్రభుత్వాలు ఈ ఉన్మాదులను కట్టడి చేయడంలో విఫలమయ్యాయని వారన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ బకరం శ్రీనివాస్ మాదిగ, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ కుమార్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్ధన్ గౌడ్,టి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి, మాల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా వినయ్,కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదే నర్సింహ్మా,బొల్లు రవీందర్, కొంపల్లి రాము, బొజ్జ దేవయ్య బొలుగూరి నరసింహ కట్ట వినయ్ కుమార్ బొల్లెపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య విషపూరిత కంపెనీలతో ప్రజల ప్రాణాలకు ముప్పు

**– ఫార్మా కంపెనని వెంటనే రద్దు చేయాలి**

**– జిల్లా కలెక్టర్ కలిసిన జాజుల,నెల్లికంటి, కర్నాటి, అఖిలపక్ష నేతలు**



**మునుగోడు, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేస్తున్న కాలుష్య విషపూరిత ఫార్మా కంపెనీకి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ , సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లకంటి సత్యం, మండల ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ తెలిపారు. నల్గొండ జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో కలెక్టర్ ని మునుగోడు నియోజకవర్గానికి చెందిన అఖిలపక్ష పార్టీల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరు నేడు నల్లగొండ పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడులో సారవంతమైన వ్యవసాయ భూములలో, చుట్టూ పది గ్రామాలు ఉండేటువంటి ప్రాంతంలో ఒక ప్రైవేట్ కంపెనీకి చెందిన ఫార్మా కంపెనీని ఏర్పాటు చేయడానికి ఇప్పటికే పనులు ప్రారంభించారని , ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు హాని చేసేటువంటి కాలుష్యాన్ని వెదజల్లేటువంటి ఈ కంపెనీ ఏర్పాటుచేస్తున్నారని, ఏలాంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఏకపక్షంగా ఈ కంపెనీని నెలకొల్పుతున్నారని , దీనిపై తక్షణం విచారణ చేపట్టి ప్రభుత్వం ఇచ్చినటువంటి అనుమతులు రద్దు చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ కంపెని ఏర్పాటు చేస్తే మునుగోడు ప్రజలు నిత్యం అనారోగ్యం పాలు కావడం ఖాయమని, ఇప్పటికే ఫార్మా కంపెనీ వ్యతిరేకిస్తూ మునుగోడు, సంస్థాన్ నారాయణపూర్,చిట్యాల మండలాలలోని గ్రామ సర్పంచ్లు తమ నిరసన వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయతీలలో తీర్మానం చేశారని అలాగే ఇటీవల మునుగోడు మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీలు , ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారని కలెక్టర్ కు వివరించారు. ఇలాంటి కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీలకు అనుమతులు ఇవ్వడం మూలంగా మునుగోడు, నకిరేకల్, నల్గొండ నియోజకవర్గాలలోని ప్రజలు కాలుష్యం బారిన పడతారని, వ్యవసాయ భూములు, భూగర్భ జలాలు, తాగే నీరు, పీల్చే గాలి, కలుషితమై మునుగోడు ప్రాంతం వల్లకాడుగా మారే ప్రమాదం ఉందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.పచ్చటి పొలాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రజాభిష్టానికిని వ్యతిరేకంగా బౌవిష్యత్ లో ఇక ఏ ఫార్మా కంపెనీకి కూడా అనుమతులు ఇవ్వద్దని వారు కలెక్టర్ ను కోరారు. ప్రజాప్రతియ సేకరణ లేకుండా ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తమకు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ప్రజాభిష్టానికినికి విరుద్ధంగా, ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మునుగోడు మండలం కిష్టాపురంలో ఏర్పాటు చేయబోయే ఫార్మా కంపెనీ పై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటానని, నల్గొండ జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అఖిలపక్ష బృందానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య గౌడ్, ఎంపీటీసీలు భీమనపల్లి సైదులు, బొడ్డు నాగరాజు గౌడ్, పోలగోని సైదులు గౌడ్ , బొల్గురి లింగయ్య, సర్పంచులు, మిర్యాల వెంకన్న,బొజ్జ శ్రీను, పంతంగి స్వామి, జాజుల సత్యనారాయణ, తాటికొండ సైదులు,పగ్గిల బిక్షం, గురుజ రామచంద్రం,నాయకులు మారగొని అంజయ్య, బూడిద మల్లికార్జున్ యాదవ్, నందిపాటి వెంకన్న, బోయ సతీష్, సుర్వి లింగస్వామి, బొజ్జ జలంధర్, జీడిమడ్ల సులేమాన్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**– విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి**

**– యాదాద్రి భువనగిరి ప్రాంతీయ సమన్వయనాధికారి నేరెళ్ల రజిని**



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహిస్తున్నామని యాదాద్రి భువనగిరి ప్రాంతీయ సమన్వయనాధికారి నేరెళ్ల రజిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ (బాలుర ) రుక్మాపూర్, కరీంనగర్ నందు ఆరవ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఈనెల 26న నిర్వహిస్తున్నారని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని ఆదివారం జరిగే పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకొని పరీక్ష రాయాలని సూచించారు.

## ఛత్తీస్‌గడ్ ప్లీనరీ సమావేశంలో బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** ఛత్తీస్గఢ్‌లోని రాయ్ పూర్ లో అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన 85వ ప్లీనరీ సమావేశం శుక్రవారం ప్రారంభమైంది.ఈ ప్లినరి సమావేశంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య,టీపీసీసీ సభ్యుడు అండెం సంజీవ రెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో స్టిరింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సిడబ్ల్యూసి ఆమోదించాల్సిన తీర్మానాలపై కీలక నిర్ణయాలు తీసుకొని ప్రధాన సామాజిక-రాజకీయ సమస్యలపై రివ్యూ సమావేశం నిర్వహించనున్నారు.

## మమత స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**– స్కూల్ కరెస్పాండెంట్ యానాల ప్రభాకర్‌రెడ్డి**



**నల్లగొండ, ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** నేడు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఫ్యామిలీ రెస్టారెంట్లో నిర్వహించే మమత స్కూల్ 1995- 96 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ స్కూల్ కరెస్పాండెంట్ యానాల ప్రభాకర్ రెడ్డి కోరారు.శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్ని సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా గెట్ టుగెదర్ పార్టీ రూపంలో కలుసుకోవడం చాలా హర్షణీయమన్నారు. పదవ తరగతి పూర్తయి 26 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్లిపోయిన వారిని కలపడంలో మమత స్కూల్ పూర్వ విద్యార్థులు చాలా కష్టపడ్డారని అన్నారు. గత నెల రోజుల మమత స్కూల్ ప్రతి విద్యార్థి విద్యార్థిని ఈ గెట్ టుగెదర్ కార్యక్రమాము విజయవంతం చేయడానికి కృషి చేసారన్నారు. మన పూర్వ విద్యార్థులను కలపడానికి గెట్ టుగెదర్ పార్టీ కమిటీ వారు చాలా కష్టపడ్డారని అన్నారు. నాడు బోధించిన ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



**శాలిగౌరారం, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** దేవుళ్ళపై మక్కువతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేవాలయాల అభివృద్ధి కొరకు వేల కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం రోజు శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతీ శంబులింగేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ నవరాత్రుల వేడుకలకు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇటుకలపాడు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బినబోయిన భద్రయ్య తండ్రి వీరయ్య ఇటీవల మృతి చెందడంతో వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్ , వైస్ ఎంపీపీ కందుల అనిత , జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి , రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య , మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కట్ట వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీ బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా కొడా విజయ్




**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీ బిసి యువజన సంఘం అధ్యక్షులుగా కోడ విజయ్ గంగపుత్రను నియమిస్తున్నట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ తెలియజేశారు . ఈ మేరకు బీసీ భవన్ లో నియామక ఉత్తర్వులు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ యువజన సమస్యలపై , నిరుద్యోగ సమస్యపై పోరాడాలని సూచించారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లపై కపట ప్రేమ ప్రదర్శిస్తూ బీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . నాగార్జునసాగర్ లో బీసీ బాల బాలికల సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నందికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు మంజల రామదాసు , జిల్లా సీనియర్ నాయకులు చెంగలి జంగయ్య , విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు జోగు రమేష్ ముదిరాజ్, దెందులూరి సాయి తేజ , కోడ శ్రీను ,రాజు , కోదండం మోహన్, తరుణ్ కుమార్, రవి , పృద్వి తదితరులు పాల్గొన్నారు .

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**– బీజేపీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్..**



**బీబీనగర్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** యువత డ్రగ్స్, బెట్టింగ్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బీజేపీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ అన్నారు. భువనగిరిలో యువ టీం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నిర్వహించిన 5కే రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు హాజరు కాగా, ఇట్టి కార్యక్రమంలో మండలం నుంచి శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కృషి చేయాలి

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 25 (మనం న్యూస్ ) :** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు జిల్లా యంత్రాంగం వారి సంయుక్త ఆధ్వర్యములో మానవ అక్రమ రవాణా వాణిజ్య లైంగిక వ్యాపారం సంబంధిత చట్టాలు, బాదితుల న్యాయ సాధికారతా అంశంపై న్యాయ చైతన్య మరియు లీగల్ సర్వీసెస్ మాడ్యూల్ క్యాంపు నిర్వహించారు. కార్యాక్రమములో యాదాద్రి భువనగిరి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి మాట్లాడుతూ నేటి సంఘములో విద్య, విజ్ఞానంతో ముందుకు వెళుతూ ప్రపంచ శిఖరాన నిలబడాల్సిన సమాజం లైంగిక వేధింపులు, వ్యాపారం దాని కోసం వ్యాపారం చేస్తూ మానవత్వ విలువల సమాజం ఎక్కడికెళ్తుందో ప్రశ్నించుకోవాలని, తప్పు చేసిన దానిని సరిదిద్దుకొని మనగలగాలని తెలిపి, కోర్టుకు వచ్చే కేసులను చూస్తే మనస్సు చలించిపోతుందని తెలిపి బాదితులకు చేయుత ఇవ్వాలని తెలిపారు. సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య మాట్లాడుతూ అక్రమ రవాణా మరియు లైంగిక వ్యాపారం చేసే వారి అకృత్యాలను చట్టం చూస్తూ ఊరుకోదని దానికి కఠిన శిక్షలు నేరగాళ్లకు తప్పవని, బాధితులకు చేయుత, భరోసా కల్పించటానికి ఈరోజు అన్ని శాఖలతో, ఆయా శాఖల ద్వారా చేయుత సహాయం అందివ్వటానికి స్వయంగా బాధితుల సహాయ శిభీరాలను ఏర్పాటు చేయటమైనదని, న్యాయ సేవా సంస్థ ద్వారా సత్వర న్యాయం, సలహా పొందవచ్చని తెలిపారు. ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి, ఆలేరు




న్యాయ సేవ సమితి అధ్యక్షులు ఎస్. సుమలత సంబంధిత చట్టాలు, నేరాలు వాటిపై వివరించారు. కార్యాక్రమములో సి. డబ్ల్యూ. సి. అధ్యక్షులు జయశ్రీ, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారిని శ్రీలక్ష్మి, పట్టణ పేదరిక నిర్మూళనా శాఖ అధికారి రమేష్ కుమార్, యాదగిరిగుట్ట మునిసిపల్ కమీషనర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, స్కీడ్ ఎన్. జి. ఒ సంస్థ నాగరాజు, యాదగిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య, డి. సి. పి. ఒ సైదులు, కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ పాల్గొని బాధితులకు సంస్థ ద్వారా సహాయం పొందటానికి స్టాల్స్ ద్వారా వివరించారు. కార్యాక్రమములో భువనగిరి, ఆలేరు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. కేశవ రెడ్డి, శ్రీహరి, జిల్లా ప్రభుత్వ న్యాయవాది ఎన్. అంజయ్య, న్యాయ సహాయ న్యాయవాది శంకర్, యాదగిరిగుట్ట కౌన్సిలర్ మానిక శ్రీధర్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ చైర్మన్‌గా రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు..

**బీబీనగర్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ మూలవిరాట్ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ చైర్మన్ గా మాజీ సర్పంచ్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా శనివారం దేవాదాయ ఇన్స్పెక్టర్ సుమతి,



ఆలయ ఈవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్, ధర్మకర్తలచే ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ధర్మకర్తలుగా కసిరెడ్డి వెంకటరెడ్డి, బచ్చు అశోక్ కుమార్ గుప్తా, యాఖరి యాదగిరి, సోము రమేష్ కురుమ, డబ్బి కార్ రాజేశ్వర్, మెరుగు శివకుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీతాపింగల్ రెడ్డి ,హైకోర్టు అడ్వకేట్ జగత్పాల్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం, సింగర్ విండో డైరెక్టర్ చింతల గణపతి, పల్లెగూడెం సర్పంచ్ సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి గారు, మాజీ సర్పంచ్ పల్లె యాదిరెడ్డి గారు, ఉపసర్పంచ్ కొండూరు వెంకటేష్ గౌడ్, బూరుగుపల్లి నరసింహసాగర్, కూనోజు ఉప్పల చారి, వార్డు సభ్యులు టంగుటూరి భరత్ ఎర్రోళ్ల స్వరూప, కట్ట బాలమణి, చెరుకు బాలరాజ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, మడుపు రాకేష్, చెరుకు కుమార్ గౌడ్, బక్కన దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి రూ. 2 లక్షల విరాళం అందజేసిన టంగుటూరి నీరజ, నాగరాజు దంపతులు

**బీబీనగర్, ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ రాజగోపురం, విమాన గోపురం పునర్నిర్మాణంలో భాగంగా గ్రామానికి చెందిన టంగుటూరి నీరజ నాగరాజు దంపతులు శనివారం తమ వంతు సహాయంగా రూ. 2 లక్షల నగదును ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులుకు అందజేశారు. అదేవిధంగా నీరజనాగరాజు పెళ్లిరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీతాపింగల్ రెడ్డి ,హైకోర్టు అడ్వకేట్ జగత్పాల్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం, సింగర్ విండో డైరెక్టర్ చింతల గణపతి, పల్లెగూడెం సర్పంచ్ సప్పిడి భారతమ్మ



సంజీవరెడ్డి గారు, మాజీ సర్పంచ్ పల్లె యాదిరెడ్డి గారు, ఉపసర్పంచ్ కొండూరు వెంకటేష్ గౌడ్, బూరుగుపల్లి నరసింహసాగర్, కూనోజు ఉప్పల చారి, వార్డు సభ్యులు టంగుటూరి భరత్ ఎర్రోళ్ల స్వరూప, కట్ట బాలమణి, చెరుకు బాలరాజ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, మడుపు రాకేష్, చెరుకు కుమార్ గౌడ్, బక్కన దేవదాసు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

**తుంగతుర్తి ఫిబ్రవరి 25 మనం న్యూస్:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని బిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం



మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్ ఆదేశానుసారం ఎంపిటిసి చెరుకు శృజన ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ..... రానున్న వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు వడ దెబ్బతగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండగాని రాములు గౌడ్, కటిక వెంకటేశ్వర్లు, గొపగాని శ్రీను, రమేష్, దీప్ల నాయక్, సాయి కిరణ్, మల్లయ్య, నాగయ్య, మల్లేషం, సాయిరాం, సాయి, మధు, సురేష్, శేఖర్, మల్లికార్జున్, నితిన్, అవిలయ్య, చింటు, మనోహర్, మహేష్, ప్రసాద్, కృష్ణ, సతీష్, ప్రభాకర్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానం ప్రాణదానం

**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 25 మనం న్యూస్:** అవయవ దానం ప్రాణదానం అని స్పందన సేవా సంస్థ కార్యకర్త గుండా వెంకటప్పయ్య అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కృష్ణ టాకీస్ రోడ్డు ముత్యాలమ్మ గుడి నందు నివసించే బుద్ద శ్రీనివాస్ స్వచ్ఛందంగా శుక్రవారం అవదానం చేసేందుకు ముందుకు వచ్చారని, ఈ విధంగా ప్రజలు అవయవదానం గురించి అవగాహన చెంది ఇతరుల ప్రాణాలను రక్షించటంలో ముందుకు రావాలని కోరారు.

## బిజేపి ఆదరణను ఓర్వలేక బిఆర్ఎస్ కుట్రలు

**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 25 మనం న్యూస్:** ప్రజాగోసా బిజేపి భరోసా యాత్రను మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్రావుకు వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకే బిజేపిపై బిఆర్ఎస్ నాయకులు దాడులకు తెగబడుతున్నారని బిజేపీ శ్రేణులు విమర్శించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పీ



రాజేంద్ర ప్రసాద్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీకి చెందిన దిమ్మెను కూల్చివేయడం, నాయకులపై అక్రమ కేసులు పెట్టడం హంసను ప్రేరేపించే విధంగా అధికార పార్టీ నాయకులు ప్రవర్తిస్తున్నారని, అందుకే పార్టీ దిమ్మెను కూల్చి వేశారని, ఈ సంఘటనపై వెంటనే విచారణ చేపట్టి, కూల్చివేసినవారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. లేకుంటే బాజాపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సలిగంటి వీరేంద్ర, మన్మధ రెడ్డి, చల్లమల్ల నర్సింహ, మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభం

**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 25 మనం న్యూస్:** ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్, హార్టీకల్చర్ అధికారి జగన్‌లు అన్నారు. శనివారం దురాజ్ పల్లి గ్రామంలోని ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు డాక్టర్ ఆదుర్తి రామయ్య, విజయలక్ష్మీ, కృష్ణమోహన్‌ల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరి సాగు పంట మాత్రమే కాకుండా ఆరుతడి పంటలను సేద్యం



చేయాలని, తగిన విధంగా సాగు చేస్తే ఆరుతడి పంటల దిగుబడితో శ్రమ తగ్గడమేకాకుండా అధిక లాభాలు పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రెండు ఎకరాలకు పైగా ఉన్న రైతులు ఎవరైన ఈ పంటను పండించవచ్చునని అన్నారు. ఎకరానికిరూ. 4200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు యాజమాన్య చర్యల కొరకు అంతర పంట పండిస్తున్నందుకు ఇవ్వబడుతుందని, ఓసిలకు 80 శాతం, బిసిలకు 90 శాతం, ఎస్సీలకు 100 శాతం బిందు సేద్య పరికరాల రాయితి ఇవ్వబడుతుందని, అంతేకాకుండా రూ. 193ల విలువగల మొక్క రైతుకు కేవలం రూ. 23కే రాయితీగా లభిస్తుందని అన్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఉద్యానవన అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఆదుర్తి రమేష్ చంద్ర, ఆయిల్ ఫాం కంపెనీ డివిజనల్ అధికారులు శశికూమార్, డ్రిప్ ఇరిగేషన్ జిల్లా కోఆర్డీనేటర్ సుధాకర్, వంగూరి లక్ష్మీనారాయణ, భద్రయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీటి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్యాపేట ఫిబ్రవరి 25 మనం ప్రతినిధి:** పట్టణంలోని సిటీ టాలెంట్ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో దాగిఉన్న శృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇది వేదిక అని పాఠశాల కరస్పాండెంట్ ఆర్



ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శన, నృత్యాలు, పాటలు అలరించాయి.

## సిఎం సహయకనిధి చెక్కులను అందజేసిన బొల్లం



**నడిగుడెం ఫిబ్రవరి 25 మనం న్యూస్:** మండల పరిధిలోని కరివిరాల, కేశవపూరం, వేణుగోపాలపురం, బృంధావన పురం, నడిగుడెం గ్రామాలకు చెందిన 27 మంది లబ్ధిదారులకు రూ. 207432 కళ్యాణ లక్ష్మీ, షాదిముభారక్, అదేవిధంగా సిఎం సహాయనిధికి సంబంధించిన 20 చెక్కులు, రూ. 700005 లక్షల పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్ పేదలకు ఒక వరంలా మారిందని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతో మంది నిరుపేదలు కార్పోరేట్ వైద్యం పొందుతున్నారని పేర్కోన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మీ పథకం దేశానికే ఆదర్శమని తెలిపారు. సంక్షేమం అన్ని రంగాలు అభివృద్ధి చెందటమే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతకుల జ్యోతి, జడ్పీటిసి బాణాల కవిత, తహసిల్దార్ నాగేశ్వరావు, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు వెంకటనర్సయ్య, పుట్ట రమేష్, గడ్డం నాగలక్ష్మీ, వీర స్వామి, చంద్రయ్య, నాగయ్య, పుల్లమ్మ, రాంరెడ్డి, సునిత, చంద్రయ్య, నర్సిరెడ్డి, ఆంజనేయులు, ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరావు, ఖలిల్ అహ్మద్, శ్రీనివాస్, జలిల్, సురేందర్‌రెడ్డి, అమల్‌రెడ్డి, విజయ్‌బాబు, వెంకన్న, వంశీ, కిరణ్, ఉపేందర్, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, ఈదయ్య, కోటిరెడ్డి పాల్గోన్నారు.

## విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం ఎంతో అవసరం



**సూర్యాపేట ఫిబ్రవరి 25 మనం న్యూస్:** విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం ఎంతో అవసరమని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ప్రధానోపధ్యాయుడు పి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జాతీయ సైన్స్‌డే ని పురస్కరించుకుని జన్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైంటిఫిక్ రంగోలి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నేటి ఆధునిక సమాజంలో కంటికి కనిపించని ప్రమాధకరమైన వైరస్‌లను ఎదుర్కోనటానికి సైన్స్ అవశ్యకత ఎంతైన ఉందని పేర్కోన్నారు. విద్యార్థిదశ నుండే పిల్లలకు సైన్స్ గురించి నేర్పడం చాలా అవసరంఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమలేష్, రహనా, పద్మ, తదితరులు పాల్గోన్నారు.

## చింతకుంట జిపిని పరిశీలించిన జాయింట్ కమీషనర్



**తిరుమల గిరి ఫిబ్రవరి 25 మనం న్యూస్:** మండల పరిధిలోని చింతకుంట తండ గ్రామ పంచాయితీని శనివారం జాయింట్ కమీషనర్ నర్సింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, ఎంపిడిఓ ఉమేష్‌చారి, సర్పంచ్ గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గోన్నారు.

## కేసీఆర్, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 25(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 5కోట్ల నిధులు మంజూరు చేసిన సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రులు జగదీష్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## మీసేవాల ద్వారా నాణ్యమైన సేవలు



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 25(మనం న్యూస్):** మీసేవల ద్వారా నాణ్యమైన సేవలను అందించాలని తహసిల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మీసేవ సెంటర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మీసేవ సెంటర్లో అధికక వసులకు పాల్పడవద్దని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరల పట్టికలను మీసేవ సెంటర్లో తెలియజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయిబ్ తహసిల్దార్ కంఠ్ల మహేష్, సీనియర్ అసిస్టెంట్ పాషా, ఆర్ఐ కర్ణాకర్, జలేందర్, మీసేవ నిర్వాహకులు సత్యం, సుదర్శన్, మల్లిఖార్జున్, వినయ్, సైదులు పాల్గొన్నారు.

# నిత్యం పర్యవేక్షణ చేస్తే మంచి ఫలితాలు వస్తాయి




**సూర్యాపేట ఫిబ్రవరి 25 మనం ప్రతినిధి:** ఒక పనిని లక్ష్యంగా చేసుకుని నిత్యం పర్యవేక్షించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చునని రెండవ మల్టీజోన్ ఐజీ షహనవాజ్ ఖాసీ అన్నారు. శనివారం జిల్లా కమీషనర్ అధికారులతో రహదారి ప్రమాదాల నివారణపై వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్, డీఎస్పీలు నాగభూషణం, రవి, వెంకటేశ్వర్‌రెడ్డిలతో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరు భాద్యతగా ఉండాలని అన్నారు. నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి పరిశీలించి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ఎల్లప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..... రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జిల్లాలో అనుక్షణం పోలీస్ సిబ్బంది పనిచేస్తున్నారని, ప్రమాదాలు జరిగిన వెంటనే అందుకు సంబంధించిన కారణాలను గుర్తించి మరల ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు రాజశేఖర్, ఆంజనేయులు, ప్రసాద్, రోడ్డు సెఫ్టి టీం, ఎస్సైలు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 25 మనం న్యూస్:** ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. శనివారం పట్టణంలోని గండూరి జానకమ్మ వాటర్ ఫ్లాంట్‌లో ఆరోగ్య శ్రీ ఆయూష్మాన్ భారత్ ఆన్‌లైన్ నమోదుకు విశేష స్పందన వస్తుందని అన్నారు. ఇప్పటివరకు 3 వేల మంది ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌ను నమోదు చేసుకున్నట్లు పేర్కోన్నారు. ఈ ఆయూష్మాన్ పథకం ముఖ్యంగా పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీని ద్వారా రూ. 5 లక్షల వరకు ప్రభుత్వం అనుమతి పొందిన కార్పోరేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం పొందవచ్చునని తెలిపారు. సమాజంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఎవరు ఎటువంటి జబ్బులకు గురి అవుతారో తెలియని పరిస్థితి ఏర్పడిందని, ఇలాంటి సమయంలో ఇటువంటి పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు శనగాని రాంబాబు గౌడ్, గండూరి సుధీర్, కుమ్మరికుంట్ల లింగయ్య, సుంకరి రమేష్, నాశనబోయిన భరత్, మెరుగు రమేష్, నాగాచారి, శ్రీను, ప్రవీణ్, జగదీష్, సతీష్, ఇస్మాయిల్, ఖ్యాణ్, నవీన్, వెంకటేష్, సందీప్ పాల్గోన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

### రూ. 5కోట్లతో నిధులతో అర్వపల్లి నర్సింహాస్వామి దేవాలయ అభివృద్ధి



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి25(మనం న్యూస్):** దేవాలయాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం అర్వపల్లిలో గాదరి కిశోర్‌కుమార్‌ను బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదాద్రిగా పేరుగాంచిన అర్వపల్లి యోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవాలయానికి 5కోట్ల రూపాయాలను మంజూరు చేసినట్లు జీవో కాఫీని విడుదల చేశారు. దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి నర్సయ్య యాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపై పోరాడాలి




**గరిడేపల్లి,ఫిబ్రవరి25,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 2023 అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమని, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాడాలని అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, జిల్లా మోర్చ ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ శక్తికేంద్రం కార్నర్ కో ఆర్డినేటర్ ముసుకుల చంద్రారెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ....కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాన్యుల కోసం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్‌కార్డులు ఆయుష్మాన్ భారత్ గురించి ప్రజలకు వివరిస్తూ, కేసీఆర్ వైఫల్యాలను తెలిపారు. అదే విధంగా రైతులకు ఫసల్‌భీమా పథకం, ఎరువుల సబ్సిడీ, ఉజ్వల గ్యాస్, జీవన్‌జ్యోతి పథకాల గురించి తెలిపారు. అభివృద్ధి పనులు సీసీరోడ్లు, పల్లెప్రకతి వనాలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సమావేశాల్లో వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగురవేయాలని బూత్‌స్థాయి నుండి బీజేపీని బలోపేతం చేసి, తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతర పోరాటాలు చేసి ప్రధానిమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదోళ్ళ రాజ్యం రావాలంటే బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కేంద్రప్రభుత్వం ప్రతి పేదవారికి రూ. 5లక్షల లోపు ఉచిత వైద్యం అందిస్తుందని, రేషన్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ మార్చి31 లోపు ఈకేవైసి చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామినేని కృష్ణయ్య, పొలిశెట్టి అంజయ్య, చిత్తలూరి సోమయ్య, గంధం సతీష్, మంద వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి మిషన్‌భగీరథ నీరు అందించాలి
### – ఎంపీపీ గూడెపు శ్రీనివాస్



**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 25, మనం న్యూస్‌:** నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఇంటింటికి త్రాగునీరు అందించడం కోసమే సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ పథకం ప్రవేశపెట్టారని దీని ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... రాబోవు వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో త్రాగునీటి సమస్యలుంటే వాటిని గుర్తించి పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులైన్ లికేజిలు, పైప్‌లైన్ లేని ఇండ్లకు పైప్‌లైన్ వేయాలని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కర్నాటి అంజిరెడ్డి, శాసనాల నాగసైదయ్య, గల్లా సైదులు, అన్నెం శిరీషకొండారెడ్డి, ఏంపీడివో శాంతకుమారి, ఎంపీవో మౌలానా, ఇంట్రా, గ్రిడ్ ఏఈఈ మహేష్, సిదార్థ, పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు చింతపల్లి మండల సర్వసభ్య సమావేశం: ఎంపీపీ భవానీ పవన్



**చింతపల్లి ఫిబ్రవరి 25(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం 27న సర్వసభ్యసమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్ అన్నారు. శనివారం చింతపల్లిమండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆమె ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....చింతపల్లి మండలాన్ని ఆదర్శ మండల కేంద్రంగా అభివృద్ధి చేయుటకు కృషి చేయడం జరుగుతోందన్నారు. అన్నీ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

## భక్తుల కోసం బోర్ ఏర్పాటు
### .....ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు వెల్లువ...



**చింతపల్లి ఫిబ్రవరి 25(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవాలయ సమీపంలో పట్టణానికి చెందిన దెంది కొండల్ రెడ్డి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం శనివారం బోర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన పాలక మండలి ఛైర్మన్ కాశగోని యాదయ్య మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు స్వచ్ఛందగా ముందుకొచ్చి విరాళాలు అందించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఆకుతోట నరసింహా, వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ, వార్డు సభ్యులు తమ్మడగోని శంకర్, సిద్ధగోని రాజు, బండారు జంగయ్య గౌడ్, రాజీవ్ పాల్గొన్నారు.




## రైతులకు కాండంతొలుచు పురుగు నివారణపై అవగాహన

**గరిడేపల్లి, ఫిబ్రవరి 25, మనం న్యూస్‌:** మండల పరిధిలోని కాచవారిగూడెం గ్రామంలో శనివారం వరి పండించే రైతులకు పంటసాగులో కాండం తొలుచు పురుగు, ఆకుచుట్టు పురుగుల నివారణపై కోరమాండల్ ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. కోరమాండల్ జోనల్ మేనేజర్ రమేష్‌బాబు మాట్లాడుతూ..... వరి పంట సాగులో రైతులు కాండంతొలుచు, ఆకుచుట్టు నివారణకై కోరమాండల్ ఇంటర్‌నేషనల్ వారి హర్వింత అనే మందును పిచికారి చేయడం వలన లాభాలుంటాయన్నారు. మండలంలో ఎక్కువ మంది రైతులు ఈ ప్రోడక్ట్ వాడి మంచి ఫలితాలు సాధించారన్నారు. రైతులు తప్పనిసరిగా హర్వింతను పిచికారి చేసి పంటలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, డీలర్లు, పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికీ కృషి: పద్మ పుల్ సింగ్ నాయక్

**చింతపల్లి ఫిబ్రవరి 25(మనం న్యూస్):** గ్రామాభివృద్ధికీ కృషి చేస్తామని సర్పంచ్ ఇస్లావత్ పద్మ పుల్ సింగ్ నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని రోటిగడ్డతండాల్లో ఎంజీఎన్ఈజీఎస్ నిధుల నుంచి విడుదలైన రూ.10 లక్షలద్వారా సీసీ రహదారుల నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రామాభివృద్ధి కోసం రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, కృషి ఆమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పొగాకు శ్రీశైలం, ఉప సర్పంచ్ ఎన్.రాంజీ నాయక్, కార్యదర్శి కవిత, లలిత, సోనా, భీమ్లా, ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వహణాధ్యక్షుడు గుండ్లపల్లి నరసింహా రెడ్డి, విద్యా కమిటీ ఛైర్మన్ మేతరి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ విరమళ్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**పాలకీడు, ఫిబ్రవరి 25, మనం న్యూస్‌:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం జరిగింది. కలెక్టర్‌గా మోబీనా, జిల్లా విద్యాశాఖ అధికారిగా నందిని, ప్రధానో పాధ్యాయురాలిగా తనూజ, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం. అనంతరెడ్డి మాట్లాడుతూ.... స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించడం చాలా బాగుందని, విద్యార్థులంతా ఉన్నత స్థితిలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలు, సంధ్యారాణి, రేష్మబేగం, సరిత, అనీత, నాగమణి, ఎస్ఎంసీ ఛైర్మన్ శంకరయ్య, పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అలవడుతుంది

### – ఖమ్మం ఏఎస్పీ ఎ. సుభాష్ చంద్రబోస్
### – ఆకట్టుకున్న శ్రీచైతన్య పాఠశాలల వైజ్ఞానిక ప్రదర్శన



**ఖమ్మం, ఫిబ్రవరి 25 (మనం బ్యూరో) :** వైజ్ఞానిక ప్రదర్శనలు చేపట్టడం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడంతోపాటు శాస్త్రీయ ధృక్పదం అలవడుతుందని ఖమ్మం ఏఎస్పీ ఎ. సుభాష్‌చంద్రబోస్ అన్నారు. శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు చేపట్టిన వైజ్ఞానిక ప్రదర్శన(సైన్స్ ఎక్స్‌పో)ను ఆయన శనివారం ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో విద్యార్థులు రాణించాలన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని బహిర్గతం చేసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన 75 వైజ్ఞానిక నమూనాలను ఆయన తిలకించారు. ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్, న్యూక్లియర్ పవర్ ప్లాంట్, వాటి ద్వారా విద్యుత్ ప్రసారము, మోర్స్‌కోడ్, హైడ్రాలిక్ గ్రానైట్ ప్యాక్టరి, హైడ్రాలిక్ పవర్ స్ప్రేయర్ ప్రదర్శనతోపాటు నాసా స్పేస్‌షటిల్ తయారు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ద్వారా విద్యార్థులను విద్యతోపాటు సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దుతున్న యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు. అనంతరం శ్రీచైతన్య తెలంగాణ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన భావితరాలకు ఉపయోగపడేలా, నూతన విషయాలపట్ల అవగాహన కలిగి ఉండే విధంగా ఉందన్నారు. తరిగిపోతున్న ఇంధన





వననరులకు ప్రత్యామ్నాయంగా రూపొందించిన నమూనాలతోపాటు విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను వారు తిలకించారు. ఈ




కార్యక్రమంలో డి.జీ.యం. చేతన్ మాధుర్, పాఠశాల ప్రిన్సిపాల్స్ టిఎల్‌ఎన్.శర్మ, మురళి మోహన్, నీరజ, శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణా రెడ్డి, సురేష్, డిన్స్ కె.వి.అర్, విష్ణు, పృద్వీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.